## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:178 | volume: 1, Issue:178 | సోమవారం 26 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

## ఓటే దేశ భవిష్యత్తుకు పునాది



**న్యూఢిల్లీ:**దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగం కేవలం హక్కుగా మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతగా యువత భావించాలని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన గొప్ప హక్కుల్లో ఓటు హక్కు అత్యంత ముఖ్యమైందని పేర్కొన్నారు. ఓటు ద్వారానే దేశానికి దిశానిర్దేశం జరుగుతుందని ప్రధాని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో నిజమైన భాగ్యవిధాతలు ఓటర్లేనని వ్యాఖ్యానించారు. ప్రజలు వేసే ఓట్లకే దేశ విధిని మార్చే శక్తి ఉందని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మై-భారత్ వాలంటీర్లకు రాసిన లేఖలో ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రజాస్వామ్య ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించడంలో భారత ఎన్నికల కమిషన్ చేస్తున్న కృషిని ప్రధాని అభినందించారు. దేశవ్యాప్తంగా ఎన్నికలను నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహిస్తున్నందుకు ఈసీని ప్రశంసించారు. ఎన్నికల సమయంలో ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా తమ స్వస్థలాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని గుర్తు చేశారు. హిమాలయాల్లో, అండమాన్ దీవుల్లో, దట్టమైన అడవుల్లో నివసిస్తున్నవారు సైతం ఎన్నికల వేళ స్వగ్రామాలకు చేరుకుని ఓటు వేస్తున్నారని మోదీ పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువల పట్ల భారతీయుల నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. రాబోయే తరాలు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. అదే సమయంలో దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రజాస్వామ్యంలో మహిళల చురుకైన పాత్ర భారత్‌ను మరింత ముందుకు నడిపిస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవంలో ప్రజాస్వామ్యంపై రాష్ట్రపతి పిలుపు




**న్యూఢిల్లీ:**జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు ప్రాధాన్యతను విశదీకరించారు. ఓటు వేయడం కేవలం రాజకీయ ప్రకటన మాత్రమే కాదని, అది ఎన్నికల అనే ప్రజాస్వామ్య వ్యవస్థపై పౌరులకు ఉన్న విశ్వాసానికి స్పష్టమైన ప్రతిబింబమని ఆమె పేర్కొన్నారు. ఓటు ద్వారా పౌరులు తమ ఆకాంక్షలను, ఆశయాలను వ్యక్తపరుస్తారని రాష్ట్రపతి అన్నారు. ప్రజల అభిప్రాయాలు, ఆశలు ఎన్నికల ప్రక్రియ ద్వారా వెలుగులోకి వస్తాయని, ఈ విధానమే ప్రజాస్వామ్యాన్ని సజీవంగా ఉంచుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి మూలాధారం ప్రజల భాగస్వామ్యమేనని ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకోవడం ద్వారా దేశ భవిష్యత్తు రూపకల్పనలో భాగస్వామి అవుతాడని వ్యాఖ్యానించారు. ఎన్నికల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం దేశానికి బలమైన ప్రజాస్వామ్య పునాదిగా నిలుస్తుందని అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం వంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడతాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువత తమ ఓటు హక్కు ప్రాముఖ్యతను గుర్తించి చురుకుగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

## పేదరికం నిర్లక్ష్యానికి అద్దం పట్టిన ఘటన



**సాగర్ జిల్లా:**దేశంలో పేదరికం ఎంత లోతుగా వేళ్లూనుకుపోయిందో, సాటి మనిషి ప్రాణాపాయంలో ఉన్నా కనీస సహాయం చేయడానికి సమాజం ఎంత వెనుకంజ వేస్తుందో చాటిచెప్పే హృదయవిదారక ఘటన ఇది. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లా పరిధిలో అంబులెన్స్‌కు డబ్బులు లేక ఒక వృద్ధుడు తన భార్యను తోపుడు బండిపై ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా, ఆమె మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన కలచివేసింది. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు అప్నా సేవా సమితి అనే స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించింది. ఈ ఘటనపై వైద్యాధికారులు స్పందిస్తూ దర్యాప్తు జరుపుతున్నామని, వృద్ధుడికి అవసరమైన సాయం అందిస్తామని తెలిపారు. అయితే ఈ ఘటన ఎన్నో ప్రశ్నలను మిగిల్చింది. డబ్బుల సాయం చేయలేకపోయినా కనీసం ఒక ఫోన్ కాల్ ద్వారా అధికారులకు సమాచారం ఇవ్వలేకపోయారా? ప్రభుత్వ సహాయ పథకాలపై అవగాహన లేని నిరక్షరాస్యత అతడిని పూర్తిగా ఒంటరివాడిని చేసింది. పేదరికం, సామాజిక నిర్లక్ష్యం, అవగాహనా లేమి కలిసి ఒక ప్రాణాన్ని బలితీసుకున్నాయనే చేదు నిజం ఈ ఘటన ద్వారా మరోసారి బట్టబయలైంది.

## 'విజిల్'తో ఎన్నికల సమరానికి టీవీకే శంఖారావం



**మహాబలీపురం:**తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేయడానికి సిద్ధమైన ప్రముఖ నటుడు విజయ్ తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఎన్నికల గుర్తుగా 'విజిల్'ను ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చెన్నై సమీపంలోని మహాబలీపురంలో ఆదివారం నిర్వహించిన భారీ కార్యకర్తల సమావేశంలో ఈ గుర్తును అధికారికంగా ప్రకటించారు. వేదికపై స్వయంగా విజిల్ ఊదుతూ రాబోయే ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు విజయ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత డీఎంకే పాలనను 'దుష్ట శక్తి'గా, గత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని 'అవినీతి శక్తి'గా అభివర్ణించారు. ఈ రెండు శక్తులు తమిళనాడును పాలించడానికి అర్హాలు కావని, వాటిని ఎదుర్కొనే ధైర్యం టీవీకేకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.డీఎంకే, ఏఐఏడీఎంకే రెండు ద్రావిడ పార్టీలు బీజేపీకి లొంగిపోయాయని విజయ్ ఆరోపించారు. ఏఐఏడీఎంకే బహిరంగంగా లొంగిపోతే, డీఎంకే పరోక్షంగా లొంగిపోయిందని విమర్శించారు. "మేము ఎవరి ఒత్తిడికీ తలొగ్గం. ఈ ముఖం చూస్తే ఒత్తిడికి లొంగేలా ఉందా?" అంటూ ప్రశ్నించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. 2026 ఎన్నికలు కేవలం ఎన్నికలు మాత్రమే కాదని, అవి ఒక ప్రజాస్వామ్య యుద్ధమని విజయ్ వ్యాఖ్యానించారు. ఈ యుద్ధంలో కార్యకర్తలే నాయకులు, కమాండర్లు అని పేర్కొన్నారు. సినిమా రంగంలో ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలను, ఈ నేలను కాపాడటమే తన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఇదిలా ఉండగా, ఇటీవల భారత ఎన్నికల కమిషన్ టీవీకేకు 'విసిల్' గుర్తును కేటాయించిన విషయం తెలిసిందే.

# రైతు చెంతకే
## 'భూధార్' సర్వే వ్యవస్థలో విప్లవం



**ఖమ్మం:**రైతుల భూములకు సంబంధించిన ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్సులు అందజేశారు. భూ సర్వేలో గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి సెంటీమీటర్ల స్థాయిలో ఖచ్చితత్వం వచ్చేలా ఆధునిక 'రోవర్స్' సాంకేతికతను వినియోగిస్తున్నామని మంత్రి వివరించారు. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించామని, ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. గత పాలకులు తీసుకొచ్చిన ధరణిలో జరిగిన లోపాలపై సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తయ్యిందని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలో మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, భూభారతి పై బురద చల్లే ప్రయత్నాలను ప్రభుత్వం తిప్పికొడుతుందని స్పష్టం చేశారు.ధరణి లొసుగులను ఆసరాగా చేసుకుని అక్రమాలకు పాల్పడిన వారిని ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు. రైతులు, భూ యజమానులకు రక్షణ కల్పించేందుకు భూభారతి పోర్టల్ ద్వారా భూ రికార్డుల భద్రత బాధ్యతను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ కు అప్పగించినట్లు తెలిపారు. త్వరలో ఈ వెబ్ పోర్టల్ ప్రజలకు అందుబాటులోకి రానుందని వెల్లడించారు.ఇదే సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు.

## నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదం..



**నాగర్‌కర్నూలు జిల్లా:**నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఉర్కొండ మండలం పరిధిలోని ముచ్చర్లపల్లి శివారులో ఉన్న పొలంలోని నీటి గుంటలో పడి ముగ్గురు బాలికలు మృతిచెందారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతులను సిరి (13), స్నేహ (13), శ్రీమన్య (11)గా గుర్తించారు. సమాచారం ప్రకారం, ఈ చిన్నారులు ముచ్చర్లపల్లిలో నివసించే నానమ్మను చూసేందుకు హైదరాబాద్ నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. ఆటపాటల మధ్య పొలంలోకి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పొలాల్లో ఉన్న ప్రమాదకర నీటి గుంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు.

# మన వార్త తెలంగాణ స్టేట్ బ్యూరోకు సన్మానం



**వేములవాడ, జనవరి 25,మన వార్త.**మన వార్త తెలంగాణ స్టేట్ బ్యూరో భాస్కరా చారి కుటుంబ సమేతంగా వేములవాడ భీమేశ్వర స్వామి ని ఆదివారం దర్శనం చేసుకున్నారు. అనంతరం వేములవాడ స్టాపర్ దెబ్బేటి ప్రవీణ్, చందుర్తి రిపోర్టార్ కార్తీక్ భాస్కరచారిని సన్మానించి, స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమం లో పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# అనంతారంలో ఓటర్ల ప్రతిజ్ఞ...

**-జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం...**

**ఇల్లంతకుంట,జనవరి 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామ బూత్ లెవల్ ఆఫీసర్ బండారి మంగవ్వ



ఆధ్వర్యంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలతో కలిసి ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్రపై ప్రతిజ్ఞ చేయించారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుష్పలత నాగయ్య,ఉప సర్పంచ్ కదం జయంత్,అంగన్వాడి టీచర్ కదం వెంకటవ,గ్రామ మహిళా అధ్యక్షురాలు తీగల రత్నవ,ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ,కాంగ్రెస్ జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బదుగు లింగం,వార్డు సభ్యుడు బట్టి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాధ్యతాయుత ఓటుకు ప్రజల ప్రతిజ్ఞ..

**-సర్పంచ్ మామిడి రాజు సమక్షంలో కార్యక్రమం..**

**ఇల్లంతకుంట,జనవరి 25 (మన వార్త ప్రతినిధి):**జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని



ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ మామిడి రాజు సమక్షంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రసాదించిన ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు.ఎటువంటి భయాలు,ఒత్తిళ్లు,ప్రలోభాలకు లోనుకాకుండా,కుల,మత,వర్గ,భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు,గ్రామ బూత్ లెవెల్ అధికారులు,యువజన సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే...



**రామాయంపేట జనవరి 25 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో శ్రీ చిత్తారమ్మ దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు . వార్షికోత్సవంలో భాగంగా నేడు అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి లు ఉత్సవాలకు హాజరయ్యారు, అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా అమ్మ కరుణాకటాక్షాలు చూపాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు గ్రామాలలో దేవాలయాల నిర్మించి ప్రతి సంవత్సరం ఉత్సవాల నిర్వహిస్తే భక్తి భావన పెరుగుతుందని ప్రతి ఒక్కరికి భక్తి భావన అవసరమని వారన్నారు, చిత్తారమ్మ దేవి రాష్ట్ర ప్రజలందరినీ కూడా చల్లగా చూడాలని రైతులను చల్లగా చూస్తూ పంటలు బాగా పండే విధంగా అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలని వారు కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, పుట్టి యాదగిరి, అస్నోద్దీన్, మద్దెల రమేష్, చింతల రాములు, శ్రీనివాస్, సగర సంఘ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు విధిగా వినియోగించుకోవాలి...

## తహసిల్దార్ మాలతి

**చిన్న శంకరంపేట జనవరి 25 ( మన వార్త ప్రతినిధి)** ఓటు హక్కును వినియోగించుకోవడం




ఒక హక్కు మాత్రమే కాదని దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఓటుకు ఉన్నదని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ మాలతి అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలో తహశీల్దార్ మాలతి ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మెదక్ చేగుంట రహదారి గుండా స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు, జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయం ముందు ముగ్గుల పోటీ నిర్వహించారు ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, అదేవిధంగా నలుగురు సీనియర్ సిటిజన్లను గుర్తించి శాలువాలతో సన్మానం చేశారు, ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు జాతీయ ఓటర్ దినోత్సవ పెన్నులను తహశీల్దార్ మాలతి చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాల గురికాకుండా భయభ్రాంతులకు గురి కాకుండా తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలని, నోట్ల కోసమో లిక్కర్ కోసమో ఓట్లను అమ్ముకోకూడదని ఆమె ఓటర్లకు సూచించారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, జూనియర్ అసిస్టెంట్ శేష, మధు, జిపిఓ లు ఎల్లము, మహేష్, రాజు, కవిత, గీత, బి ఎల్ ఓ లు నాగరాణి, మాలతి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం స్ఫూర్తి సభను జయప్రదం చేయండి




**-భీమ్గల్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి బాలయ్య...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 25** సిరికొండ మండలం గడుకోలు గ్రామంలో బింగల్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి బాలయ్య మాట్లాడుతూ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ 2026 జనవరి 31 తేదీన సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభను జయప్రదం చేయాలని భీంగల్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి బాలయ్య పాత్రికేయుల సమావేశంలో కోరారు.న్యూ డెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిరికొండ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. బాలయ్య మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్ 20 తేదీన కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించందని ఆయన తెలిపారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థి, యువత అనేక సమస్యలపై పోరాడి, వేలాదిమంది త్యాగాలతో అనేక విషయాల్లో విజయం సాధించారని ఆయన తెలిపారు. జిల్లాలో మిగులు భూములు పంచాలని, నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటుకై, ఖలీల్ వాడి స్కూల్ గ్రౌండ్ రక్షణకై, గుట్కా నిషేధానికి,విద్య, వైద్య రంగ సమస్యలపై పోరాడి అనేక విజయాలు సాధించిందని ఆయన తెలిపారు. జిల్లాలో సిరికొండ మండలంలోని గడుకోల్ చివరి గ్రామం అయినప్పటికీ, ఇక్కడ భూ సమస్యతో పాటు, తునికాకు అనేక సమస్యలపై పోరాడుతూ కామ్రేడ్ పిట్లం ఎల్లన్న అమరత్వం పొందిన నేల అని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావంతో సామాన్య పేదలు, ఉన్నవిత విద్యను అభ్యసించి ఉన్నత పదవులను అధిష్టించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సమాజంలో దోపిడీ ఉన్నంతవరకు వర్గ రహిత పోరాటం అనివార్యమని బాలయ్య అన్నారు. వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి సభ జనవరి 31 ఉదయం 11:30 గంటలకు నిర్వహిస్తున్నామని, ఈ సభలో ముఖ్య అతిథిగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు బండారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పాల్గొంటారని సభకు ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దాసు అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్య శివాజీ, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, పాల్గొని ప్రసంగిస్తారని, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు ప్రదర్శనలు ఇస్తారని బాలయ్య తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో గులమ్ హుస్సేన్ నిమ్మల చిన్న గంగాధర్, షార్, సంజీవ్,నర్సాగౌడ్ నడిపెన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ...




**నార్సింగి జనవరి 25 ( మన వార్త ప్రతినిధి)** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని నార్సింగ్ తహసిల్దార్ గ్రేస్ బాయ్ అన్నారు, మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ గ్రేస్ బాయ్, ఎస్సై సృజన, డిప్యూటీ తాసిల్దార్ మేఘన, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్పంచ్ సుజాత మల్లేశం గౌడ్, బి ఎల్ వో లు రేషన్ డీలర్లు, విద్యార్థులు కలిసి తాహసిల్దార్ కార్యాలయం నుండి పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద బిఎల్ఓ ల కు సర్టిఫికెట్, పెన్ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును విధిగా, వినియోగించుకోవాలని ఓటును నోట్లకో, మద్యానికో అమ్ముకోకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు వజ్రాయుధమని వారన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు దుస్తుల పంపిణీ...



**-రేపాక గ్రామంలోని సర్పంచ్,ఉపసర్పంచ్ నేతృత్వంలో..**

**ఇల్లంతకుంట,జనవరి 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో ఆదివారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాతా మల్లేశం,ఉపసర్పంచ్ కోదాని మహేష్ పాల్గొని విద్యార్థులకు దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాతా మల్లేశం మాట్లాడుతూ చిన్నారుల విద్య,ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాలి.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మీసాల విమల,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారులు అవార్డులను స్వీకరించారు




**సిద్దిపేట జిల్లా, జనవరి 25, మన వార్త ప్రతినిధి** హైదరాబాదులోని రవీంద్రభారతిలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి, దుబ్బాక శాసనసభ నియోజకవర్గ ఉత్తమ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా గరీమ అగ్రవాల్, ఉత్తమ బిఎల్ఓగా బి. పుష్పలత లు అవార్డులను స్వీకరించారు.

# భువనగిరి జిల్లా కలెక్టర్ కి రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం...




**-బెస్ట్ ఎలక్టరల్ ప్రాక్టీస్ అవార్డుకు ఎంపిక...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 25**16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించు కుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి నిన్న శనివారం ప్రకటించారు. ఈరోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించిన ఎన్నికల అధికారులు , సిబ్బంది , ఎన్నికల నిర్వహణలో భాగ స్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సమిష్టి కృషి వల్లనే మన జిల్లా కి ఈ అవార్డు దక్కిందని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం చేసి ఓట్లు అడగండి...

**-తెలంగాణ ఉద్యమకారుల కోసం ఒక్కరోజు దీక్ష చేసిన శివసేన పార్టీ...**

**-రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 25** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పసువులు బాసిన కుటుంబాలకు



న్యాయం చేయకుండా తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 250 చ. గజాల జాగ , హెల్త్ కార్డులు , 30 వేల రూపాయల పెన్షన్ చెల్లించి పురపాలక సంఘం ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఓట్లు అడగాలని శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజు ఆయన స్థానిక వినాయక చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుల న్యాయం కోసం దీక్ష చేపట్టి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉద్యమకారులను పేరేడ్ గ్రౌండ్ కు పిలిపించి గ్రౌండ్ ఆవరణలో 2025 సంవత్సరంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి అందర్నీ పిలిచి 6 నెలలో ప్రభుత్వ పథకాల పెన్షన్లు , ఇండ్లు , హెల్త్ కార్డులు ఇస్తామని ఉద్యమకారులను నమ్మించి మోసం చేశాడని ఉద్యమకారులకు ఎమ్మెల్సీలను , గ్రంథాలయ చైర్మన్ లను , మార్కెట్ కమిటీ చైర్మన్ లను చేస్తానని మాట ఇచ్చారని అది ఇంతవరకు న్యాయం చేయకపోగా ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం లేదని ఉద్యమకారులకు న్యాయం చేసి స్థానిక పురపాలక కార్పొరేషన్ ఎన్నికలలో ఓట్లు అడిగి తమ చిత్తశుద్ధిని చాటాలని పూస శ్రీనివాస్ కోరారు. ఉద్యమకారులకు అన్యాయం చేస్తానంటే చూస్తూ ఊరుకోమని గల్లీ నుండి గళం విప్పి రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఊదం బాల మల్లేష్ యాదవ్ ఒక్కరోజు దీక్షకు సంఘీభావం తెలిపారు.. బీసీ సంఘాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు , సత్యం , ప్రైవేటు ఉద్యోగ సంఘాల అధ్యక్షులు రాంజీ జయంత్ , నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ సిటిజన్ కాలనీలో హాస్టల్‌లో అగ్నిప్రమాదం

**-ఏసీలు బ్లాస్ట్ ఊపిరాడక ఆరుగురు విద్యార్థులు అస్వస్థత నాలుగు...**
**-అంబులెన్సులు, ఒక ఫైర్ ఇంజన్‌తో సహాయక చర్యలు...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 25 మన వార్త :**అల్వాల్ పరిధిలోని సిటిజన్ కాలనీలో ఉన్న నైన్ ఎడ్యుకేషన్ హాస్టల్‌లో ఆదివారం ఉదయం ఒక్కసారిగా జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర కలకలం



సృష్టించింది. హాస్టల్ నాలుగో అంతస్తులో అమర్చిన ఎయిర్ కండీషనర్లు అకస్మాత్తుగా బ్లాస్ట్ కావడంతో మంటలు చెలరేగి, క్రమంగా ఐదవ అంతస్తుకు వ్యాపించాయి. ఈ ఘటన సమయంలో ఐదవ అంతస్తులోని ఒక గదిలో సుమారు 20 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఉన్నారు. మంటల నుంచి వచ్చిన దట్టమైన పొగ బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఉక్కిరిబిక్కిరికి గురయ్యారు. ఈ క్రమంలో ఆరుగురు విద్యార్థులు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని గదిలోనే కుప్పకూలిపోయారని సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. నాలుగు అంబులెన్సులు, ఒక ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురాగా, అస్వస్థతకు గురైన ఆరుగురు విద్యార్థులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. గ్లాస్ బిల్డింగ్ వల్లే ప్రమాదం తీవ్రత? హాస్టల్ భవనం పూర్తిగా గ్లాస్ నిర్మాణంతో ఉండటంతో పొగ బయటకు వెళ్లే అవకాశం లేకుండా పోయిందని తెలుస్తోంది. వెంటిలేషన్ సరిగా లేకపోవడం వల్లే విద్యార్థులు ఎక్కువగా ఉక్కిరిబిక్కిరి అయ్యారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 120 మందికి పైగా విద్యార్థులు ఈ హాస్టల్‌లో బాలురు, బాలికలు కలిపి సుమారు 120 మంది విద్యార్థులు నివసిస్తున్నారని సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో మరింత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉంటే తీవ్ర ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు ఈ ఘటనతో హాస్టళ్లలో ఫైర్ సేఫ్టీ, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, వెంటిలేషన్ సౌకర్యాలపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు హాస్టల్ యాజమాన్యంపై విచారణ చేపట్టి, అగ్నిప్రమాదానికి గల కారణాలను నిర్ధారిస్తామని తెలిపారు. విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# శ్రీ సాయి నగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షుడిగా చంద్రశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 25 మన వార్త :** అల్వాల్ సర్కిల్ 191 మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో నూతన కాలనీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, నివాసితుల సంక్షేమమే లక్ష్యంగా ఈ కమిటీ బాధ్యతలు చేపట్టనుంది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డిని నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు వైస్ ప్రెసిడెంట్‌గా బోజీ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మధుసూదన్,జాయింట్ జనరల్ సెక్రెటరీగా జనార్ధన్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీగా రైమత్ ఉల్లా,ట్రెజరర్‌గా హరి,జొన్న బండ ప్రెసిడెంట్‌గా విష్ణు ప్రసాద్‌ను నియమించారు.అలాగే కాలనీకి మార్గదర్శకులుగా అడ్వైజర్లుగా నరసింహారెడ్డి, సంపత్ రావు,రాజలింగంను ఎంపిక చేశారు.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డిని కాలనీ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శ్రీ సాయి నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం దగ్గరుండి పని చేస్తాను. కాలనీవాసుల సహకారంతో కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని తెలిపారు.కాలనీలో ఉన్న పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అలాగే యువత, మహిళలు, సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సాయి నగర్ కాలనీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

# తోట ముత్యాలమ్మ దేవాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 25 మన వార్త:**అల్వాల్‌లోని తోట ముత్యాలమ్మ దేవాలయంలో యాప్రాల్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, వీరేష్ తదితర నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్, శరణగిరి, పవన్, రేవంత్ రెడ్డి, అరుణ్, సురేష్, మహేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**జహీరాబాద్, జనవరి 25 (మన వార్త ):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ దేవ్జీ, తహసీల్దార్ దశరథ్, జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ జైత్రాం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ ర్యాలీ ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి జాతీయ రహదారి పై ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం బ్యానర్ పై ఉన్న నా భారత దేశం - నా ఓటు, జాతీయ ప్రజాస్వామ్యానికి పౌరుడే కీలకం అనే నినాదాలతో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేయగా మున్సిపల్ సిబ్బంది, పలు సామాజిక సంస్థలు, విద్యావంతులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అల్వాల్‌లో ఘనంగా మాల జంగం మహేశ్వర సంఘం 8వ వార్షికోత్సవం



**-సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 25 మన వార్త:** అల్వాల్‌లోని శ్రీ సాయి గార్డెన్స్ కళ్యాణ మండపంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మాల జంగం మహేశ్వర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ వార్షికోత్సవం మరియు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, సంఘం రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మాల జంగం కులస్తులు కుల ధ్రువీకరణ పత్రాలు పొందే సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే మాల జంగం కులస్తుల కోసం ప్రత్యేక సామాజిక భవనం (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలంటూ సంఘం తరఫున వినతిపత్రం అందజేయగా, ఎమ్మెల్యే దానిపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. మాల జంగం యువత విద్యాపరంగా, ఆర్థికంగా మరింత ఎదగాలని, వారు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సంఘం చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మాల జంగం అధ్యక్షులు శ్యామ్ రావు, ప్రధాన కార్యదర్శి ఉమాపతి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మాల జంగం మహేశ్వర సంఘం అధ్యక్షులు గౌరీ అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి మదరి రవిశంకర్ పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే సంఘ సభ్యులు చంద్రశేఖర్, బాల సిద్ధయ్య, రాజేందర్, శ్రీనివాస్ వర్మ, శరణగిరి రాజశేఖర్ రాజ, శివ సదానందం రాజేందర్, శరణగిరి, ఢిల్లీ పరమేష్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, పవన్, రేవంత్ రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. మాల జంగం కులస్తులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పచ్చనీ కాపురాల్లో చిచ్చు పెడుతున్న బెల్ట్ షాపులు



**బెజ్జంకి,జనవరి25(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాప్ నిర్వహణతో మద్యం ఎరులై పారుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారనీ, వినికిడి ఎక్సైజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం విక్రయాలు అదుపు తప్పాయని విమర్శలు వెలువెత్తుతున్నాయి. పచ్చని కాపురాల్లో బెల్ట్ షాపుల వల్ల చిచ్చులు పెరిగిపోతున్నాయనీ గ్రామస్తుల నుండి వినికిడి, యువకులు మద్యానికి బానిసలు అవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎనీ టైం మద్యం దుకాణాలు విక్రయాలు జరుగుతున్నాయి, కిరాణా దుకాణాలు, హోటల్లు నివాస గృహాలలో ఎమ్మార్పీ ధర కంటే అదనంగా 30 రూపాయల నుండి 40 రూపాయల వరకు బెల్ట్ షాపుల యజమానులు తీసుకుంటున్నారన్నట్టు సమాచారం. ఎక్సైజ్ పోలీసులు గ్రామాల్లో తనిఖీ చేపట్టి అక్రమ బెల్ట్ షాపులపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని, పల్లెల్లో ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని వివిధ గ్రామాల ప్రజలు మహిళలు అధికారులను పోలీసు వేడుకుంటున్నారు.

# గాడిపల్లి అరుణారెడ్డికి తెలుగు వెలుగు నంది పురస్కారం



**సిద్దిపేట జిల్లా, జనవరి 25, మన వార్త ప్రతినిధి** సిద్దిపేటకు చెందిన గాడిపల్లి అరుణారెడ్డి, తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కాళోజీ స్మారక సంస్థ,తెలుగు వెలుగు సాహితీ సంస్థల ఆధ్వర్యంలోజాతీయస్థాయిలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వాళ్ల కి ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. ఇందులో భాగంగా అరుణారెడ్డి,అందిస్తున్న సామాజిక సేవా,మహిళా చైతన్య కార్యక్రమాలను గుర్తించి ఎమ్మెల్సీ బస్వారాజు, సారయ్య, చేతుల మీదుగా ఈ పురస్కారాన్నిఅందజేశారు. అవార్డు అందుకున్న ఆమెను పలువురుఅభినందించారు. ఈ సందర్భంగా అరుణారెడ్డి, మాట్లాడుతూ ఇది మొదటి మెట్టు విజయంగా భావించి మరిన్ని సామాజిక కార్యక్రమాలుచేస్తానన్నారు. నాకు పురస్కారం లభిస్తుందని ఊహించలేదని,తన సేవలను గుర్తించి నంది పురస్కారం ఇచ్చిన కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్ల కి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# మచ్చ బొల్లారం డివిజన్‌ను సమస్య రహిత ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 25 మన వార్త:**మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని సమస్య రహిత ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకుని, మచ్చ బొల్లారం డివిజన్‌ను కూడా సమస్యలేమీ లేని ఆదర్శ డివిజన్‌గా మార్చాలన్నదే తమ ఆశయమని సురేష్ సేవా సమితి వ్యవస్థాపకులు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించిన ఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకువస్తే, తమ వంతుగా సాధ్యమైన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని, తమ పరిధిలో లేని సమస్యలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో బొల్లారం మార్కెట్ సమీపంలో ఇటీవల ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ స్తంభానికి విద్యుత్ దీపం లేకపోవడంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం డాక్టర్ నర్ల సురేష్ దృష్టికి వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించాలంటూ నిన్న సురేష్ సేవా సమితి సభ్యులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. వినతిపై డాక్టర్ నర్ల సురేష్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఏర్పడుతున్న అసౌకర్యాలు, భద్రతాపరమైన సమస్యలు తొలగిపోయాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను వెంటనే గుర్తించి, వేగంగా పరిష్కారం అందించిన డాక్టర్ నర్ల సురేష్ సేవాభావం ఆదర్శనీయమని సురేష్ సేవా సమితి సభ్యులు ప్రశంసించారు. విద్యుత్ దీపం ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత, సౌకర్యం కల్పించినందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాములు,వెంకటేష్,రాజేష్ నవీన్,మహేష్,శశిధర్,కార్తీక్, స్థానికులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం పునర్ధరించాలని



**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్...**

**జనవరి 25, మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ప్రవేశపెట్టి అమలు చేసిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం పునర్ధరించాలని, వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, మరియు రాచర్ల గొల్లపల్లి, గ్రామాలలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాలు నిర్వహించారు,రాచర్ల గొల్లపల్లి మార్కండేయ టెంపుల్ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశానికి చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు నిరుద్యోగులు నిరుపేదలు, ఇతరదేశాలకు వలసలు పోకుండా నిరోధించడానికి స్థానికంగా ఉండి 100 రోజుల పని కల్పించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ఏక్కడబడితే అక్కడ ఆడుతూపాడుతూ పని చేసుకొనేవారమని వారానికోసారి డబ్బులు వచ్చేవని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి ప్రస్తుతం పేరు మార్చడమే కాకుండా ఈ పథకాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తుందని పని విధానాలను మార్చి పేద ప్రజలకు నిరుద్యోగులకు పని లభించకుండ చేసిందన్నారు, కాంట్రాక్టర్ లకు లాభం చేసేందుకే వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తెచ్చిపెట్టిందని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం పునర్ధరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాహెబ్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి లు ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో దొమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, కొమిరెడ్డి శెట్టి తిరుపతి, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గుర్రపు రాములు, సర్పంచులు సిర్రం నాగరాజు యాదవ్ , బాపురెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా,మాదాస్ బాబు నాయకులు గోగూరి శ్రీనివాస్ రెడ్డి, పందిళ్ళ నారా గౌడు, బుగ్గ కృష్ణమూర్తి గుర్రాల రాజిరెడ్డి, పందిర్ల సుదాకర్ గౌడ్, గంట బుచ్చాగౌడ్ , వంగ శ్రీకాంత్ రెడ్డి, సాయి ప్రేమ్, షకీల్ , భూంరెడ్డి , లక్ష్మణ్, ఎల్లాగౌడ్ , బాల్ చందర్ యాదవ్ , పోరెట్టి శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు, సమావేశానికి వచ్చిన ఉపాధి హామీ కూలీలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు

## మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**సిద్దిపేట జిల్లా, జనవరి 25, మన వార్తా ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బోయిని రాజు,కుటుంబాన్ని ఆదివారం 2004 - 2005 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు పరామర్శించి 70,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులుమాట్లాడుతూ మా మిత్రుడు రాజు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న సందర్భంగా వారికి అండగా మిత్రులం వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని,రాబోయే కాలంలో మా మిత్రులు అందరికి ఒకరికి ఒకరం అండగా ఉంటామని అన్నారు, ఇటీవల పూర్వ విద్యార్థుల సమావేశంలో మేమందరం కలిసి ఒక నిర్ణయానికి రావడంజరిగిందని అందరి కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు,కాగా మిత్రునికి ఆపదలో సహాయంఅందజేసిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాతూరు మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,సీనియర్ నాయకులు తండా స్వామి,పాములపర్తికరుణాకర్, హైమద్,రాజు,కనకయ్య,రవి, గచ్చు భాయ్ నరేష్ గౌడ్, నర్సింలు,ప్రభాకర్,కనకరాజు, పూర్వ విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యానికి ఓటు ఆయువుపట్టు



**-శంకరపట్నం తహసిల్దార్: సురేఖ...**

**శంకరపట్నం:జనవరి25(మనవార్త ప్రతినిధి)**ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ సురేఖ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 పురస్కరించుకొని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.రెవెన్యూ సిబ్బంది,పంచాయతీ అధికారులు,ప్రజాప్రతినిధులు,విద్యార్థులతో తహసిల్దార్ సురేఖ ప్రతిజ్ఞ చేయించారు.అదేవిధంగా ఇద్దరు సీనియర్ సిటిజన్లను గుర్తించి వారిని శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాములు,ప్రత్యూష,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కాంగ్రెస్ నాయకులు గట్టు తిరుపతి గౌడ్,అజయ్,దుర్గపు తిరుపతి,ఎగ్గని రమేష్,చంద్రశేఖర్ రెడ్డి,షారుక్,దండు రాజేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణానికి తాగునీటి సరఫరా కొరకు కొత్త పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన..



**సిద్దిపేట జిల్లా, జనవరి 25, మన వార్త ప్రతినిధి** హుస్నాబాద్ పట్టణంలోని జీ ఆర్ ఆర్ కాలని వద్ద 30 లక్షల రూపాయలతో హుస్నాబాద్ పట్టణానికి తాగునీటి సరఫరా కొరకు కొత్త పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన, చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలో (డి ఆర్ సి సి )(డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ ) వద్ద 27 లక్షల రూపాయలతో రూపొందించిన వెయింగ్ బ్రిడ్జి & బేలింగ్ మిషన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

## పాఠశాలకు సౌండ్ సిస్టం మైక్ అందించిన పూర్వపు విద్యార్థులు

**శంకరపట్నం:జనవరి25(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 లో పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు రూ.30 వేల విలువచేసే సౌండ్ సిస్టం మైక్ ను బహుమతి ప్రధానం చేశారు.సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ మైక్ సెట్ ను ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ,,చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని ఈ విధంగా పాఠశాలకు సహకరించడం చాలా గొప్ప విషయం అని అన్నారు.పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం అవసరమని ప్రజా ప్రతినిధులు,మేధావులు,ఉద్యోగ ఉపాధ్యాయులు,విద్యాభిమానులు,స్థానిక మీడియా ప్రతినిధులు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని ప్రశంసించారు.అందరి సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వపు విద్యార్థులు,పాల్గొన్నారు.

## పురాతన కలలను కాపాడుకోవాలి...

**-సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్....**

**చిన్న శంకరంపేట జనవరి 25( మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నా గ్రామం నా వారసత్వం కార్యక్రమం



చందంపేట గ్రామంలో సర్పంచ్ నాయన ప్రవీణ్ కుమార్,ఉమామహేశ్వర భజన మండలి సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సర్పంచ్ ప్రవీణ్ కుమార్ భజన మండలి సభ్యులు యాదగిరి గంగాధర్ మాట్లాడుతూ చందంపేట గ్రామంలో 100 సం నుంచి యక్షగానం భాగవతం నిర్వహిస్తున్నామని, మహాశివరాత్రి సంక్రాంతి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో యక్షగాన కార్యక్రమాలు శావ నిర్వహణ , మరియు గ్రామంలో ఎవరైనా మరణిస్తే రాత్రి నుంచి ఉదయం వరకు భజన కార్యక్రమాలు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో పురాతన బురుజు పలకవర్గం సభ్యులు, గ్రామస్తులు కలిసి పరిశీలించారు. సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని గతంలో ఉన్నత అధికారులు బురుజు నలుమూలలు పరిశీలించి పర్యటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటివరకు మాటలు నీటి మూటల గడిచాయని ప్రస్తుత ప్రభుత్వం స్పందించి బురుజు అభివృద్ధి పరచాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ ,ఉపసర్పంచ్ నర్సింలు వార్డు సభ్యులు, భూపాల్, రామకృష్ణ, నర్సింలు, గౌతమి, లావణ్య, భజన మండలి సభ్యులు పెంట స్వామి సిద్ధిరాములు, రాములు, సంగయ్య, భూమయ్య, నారాయణ, పోచయ్య, లక్ష్మయ్య, కిష్టయ్య, నర్సింలు , పోచయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## సర్పంచ్ తండాలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాలీబాల్ గేమ్ ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) జనవరి 25** సిరికొండ మండలం సర్పంచ్ తండా గ్రామపంచాయతీ లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్ , ఉప సర్పంచ్ బాదావత్ గేని రామ్ చందర్ మరియు వీడీసీ చైర్మన్ సరియా నాయక్ గారి ఆధ్వర్యంలో వాలీబాల్ గేమ్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తండా సర్పంచ్ శోభా జీవన్ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. గ్రామంలో క్రీడల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

## మన వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్ ఐ సందీప్



**కొడిమ్యాల:జనవరి 25 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం స్థానిక సబ్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ “మన వార్త “ దినపత్రిక క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మన వార్త పత్రిక ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని ప్రశంసించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజాప్రయోజనకర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మన వార్త పత్రిక పాత్ర కీలకమన్నారు. అలాగే చట్టం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మీడియా పోలీసుల సమన్వయంతోనే సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సౌందర్య, మున్నయ్య, వినయ్, జర్నలిస్ట్ లు మొగిలిపాలెం శ్రీనివాస్, వంకాయల కార్తీక్, భైరి కార్తీక్ పాల్గొన్నారు.

## తాటి కల్లు తాగిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 25**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామంలో గౌడ్ అన్నలు వారి తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేందుకు రోడ్డుకు మరమ్మతులు చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గౌడ్ అన్నలు ప్రభుత్వ విప్ ను ఆహ్వానించగా ఆయన , తాటి వనంలో సంప్రదాయ సురా పానకం (కల్లు)ను స్వీకరించారు. అనంతరం గౌడ్ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి సాధక బాధలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల జీవనోపాధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ పేర్కొంటూ , గౌడ్ అన్నల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , గౌడ్ సంఘ నాయకులు , స్థానిక స్థానికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భీమా నగదు అందజేత



**శంకరపట్నం:జనవరి25(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం తాడికల్ లో శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం సభ్యుడు కంచం రమేష్ ఇటీవల మృతి చెందాడు.కాగా నామినీ ఐన అతని కుమారుడు కంచం శ్రావణ్ కు శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘ కాయాలయంలో బీమా నగదు అందించారు.బీమా నగదు మొత్తం కలిపి 82,963 రూపాయలను సంఘం అధ్యక్షుడు నరహరి రాజిరెడ్డి ఉపాధ్యక్షులు కొత్త ఆనందరెడ్డి మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అందించారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సర్వ శ్రీ,ఉప్పరి సంపత్,ఆడెపు ఎల్లయ్య,బత్తిని శ్రీనివాస్ గౌడ్,చామంతుల కుమార స్వామి,పూదరి మొగిలయ్య,బొమ్మ దేని చంద్రమౌళి,ఆరేపల్లి ఓదెలు,పాంద్రాల శ్రీనివాస్,పోలు రమేష్,ఎండి రఫీ మరియు గణకులు కొరిమి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మండలంలో పులి సంచారం దూడ మృతి...



**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్...**

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 25**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగం గ్రామ పరిధిలోని వ్యవసాయ బావి వద్ద పులి సంచారం కలకలం రేపింది. ఈ ఘటనలో పులి దాడి చేసి ఓ దూడను చంపి రక్తం తాగిందని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతును విప్ ఆయిలయ్య ఓదార్చి , ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాప్ , డ్రోన్ కెమెరాల సహాయంతో , ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి గుర్తించాలని తెలిపారు.గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని , పశువులను రాత్రి వేళల్లో సురక్షిత ప్రాంతంలో కట్టి ఉంచుకోవాలని సూచించారు. చీకటి పడే లోపు గ్రామంలోకి రైతులు చేరుకోవాలన్నారు. పులి సంచారం నేపథ్యంలో గ్రామంలో భయాందోళనలు నెలకొనగా , అటవీ శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అటవీశాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 25**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించిన పోచమ్మ తల్లి పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి..గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పోచమ్మ తల్లిని ప్రార్థించారు. పండుగ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సంప్రదాయాలు -సంస్కృతులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని , ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , ఆలయ కమిటీ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాకీ పోటీలకు జాతీయస్థాయిలో తుంపల్లి విద్యార్థులు ఎంపిక




**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) జనవరి 25** సిరికొండ మండలం తుంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు కంచర్ల పవన్, రాధారపు రాజశ్రీ వీరిద్దరూ జనవరి 7 నుంచి 9 వరకు నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి బాల బాలికల హాకీ పోటీల్లో అద్భుతంగా ఆడి ప్రతిభ కనబరిచి హాకీ పోటీలకు జాతీయస్థాయిలో ఎంపికైనారు. జనవరి 27 నుండి 31 వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరగనున్నాయని తెలిపారు. జాతీయస్థాయి కి ఎంపికైన విద్యార్థులను సిరికొండ ఎంపీడీవో కె.ఆర్ మనోహర్ రెడ్డి, ఎంఈఓ పి.రాములు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏ. మనోహర్, ఉపాధ్యాయుల బృందం, తుంపల్లి గ్రామ సర్పంచ్ జినుక రాజేందర్, ఉప సర్పంచ్ అయినాల శ్రీకాంత్, ఏ ఏ పీ సి చైర్మన్ లత, వి డి సి సభ్యులు గ్రామ ప్రజలు ఆ ఇద్దరు విద్యార్థులను అభినందించారు.

# ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు



మధిర,జనవరి25( మన వార్త )రెండవ విడత సీఎం కప్ పోటీలో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లో పలు గ్రామ క్లస్టర్లలో ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి.మధిర నియోజకవర్గం లో మధిర పట్టణం, ఎర్రుపాలెం, చింతకాని మండలం కొదుమూరు కేంద్రాల్లో మొదటి గ్రామీణ క్లస్టర్ పోటీలు నిర్వహించారు. మధిరలో జరిగిన పోటీలను జిల్లా యువజన సంక్షేమ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కమిషనర్ సంపత్, తాసిల్దారు రాళ్ల బండి రాంబాబు, ఎంఈఓ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా లు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా క్రీడలు యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో 5 అంచల గ్రామీణ మండల అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా రాష్ట్రస్థాయిలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పోటీలు నిర్వహిస్తుందని ఇందు కొరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులను గ్రామీణ క్లస్టర్ స్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించాక జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు. జిల్లా స్థాయి పోటీలు అనంతరం వారిని రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేస్తామని, మరియు గ్రామా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ చూపిన క్రీడాకారులను గుర్తించి వారికి ఇంకా మెరుగైన శిక్షణ, సౌకర్యాలు కల్పించి ఒలంపిక్ స్థాయి క్రీడాకారులను తయారు చేయడానికి స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా యువ క్రీడాకారుల్లో మంచి స్పందన లభిస్తుందని, జిల్లా కలెక్టర్ గారి మరియు జిల్లా అధికారుల సహకారంతోవారి క్రీడా ప్రతిభను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోస్పోర్ట్స్ అథారిటీ అధికారి రాజ్ వీర్,ప్రజా సంబంధాల అధికారి సురేష్ , ఎస్ జి ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి వై చిన్ని ఫిజికల్ డైరెక్టర్లు చైతన్య రవి నరసింహారావు సైదులు,స్పోర్ట్స్ అథారిటీ కోచులు గౌస్ దీపక్ శ్రీనివాస్ సోహెల్ నిరీక్షన్, సునీల్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల 42 శాతం రిజర్వేషన్ లకు వ్యతిరేకమైన కాంగ్రెస్, బీజేపీ లను ఓడించండి



మంచిర్యాల, జనవరి 25 (మన వార్త ప్రతినిధి):తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ లకు వ్యతిరేకమైన కాంగ్రెస్, బీజేపీ లను ఓడించాలని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్, అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆదిలాబాద్ జోన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం కి అయన ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోన్ స్థాయి నాయకుల తో కలిసి మాట్లాడుతూ, తెలంగాణలో ఎన్నికల ముందు కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన కూడా నేటికీ బీసీ కుల గణన చేయలేదని, ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అమలు చేయలేదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బీసీ ల 42 శాతం రిజర్వేషన్ లకు వ్యతిరేకమని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన లో ఎన్నికల హామీలు ఇంకా పూర్తిగా అమలు చేసే దిక్కు లేదన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో దళితుల పై దాడులు, లాకప్ డెత్ లు జరుగుతున్నాయని, దళిత మహిళా లు మానభంగాలకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగంను రద్దు చేసి బహుజనులను బానిసలుగా చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ బిఆర్ఎస్ లను ఓడించి, బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. బీసీ లకి ఇప్పుడున్న 27 శాతం రిజర్వేషన్ లు అమలు కావడానికి బీఎస్పీ పోరాటమే కారణం అన్నారు. వీపీ సింగ్ ప్రధాని గా ఉన్నపుడు బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం మండల్ కమిషన్ అమలు కోసం అలుపెరుగని పోరాటం చేసి రోజు కు 5000 మంది బీఎస్పీ కార్యకర్తలను జైలుకు పంపడానికికూడా వెనుకదాలేదన్నారు. బీసీ లకు జనాభా ప్రకారం రాజ్యాధికారం, బీసీ లకు సామాజిక న్యాయం బీఎస్పీ తోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో జోన్ ఇంచార్జ్ లు అడ్వకేట్ నీరడి ఈశ్వర్, గైని గంగాధర్, కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్ లు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లంపెల్లి సంపత్ కుమార్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు దుర్గం తుకారాం, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సింగాడే పాండు, నిర్మల్ జిల్లా ఇంచార్జ్ లక్ష్మి, జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ పౌరులకు రాజ్యాంగం అందించిన శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు



**–బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్....**

మంచిర్యాల, జనవరి 25 (మన వార్త ప్రతినిధి):దేశ పౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని, 18 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొంది ఎన్నికల సమయంలో ఖచ్చితంగా వినియోగించుకోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ప్రోగ్రాం అధికారి ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా వీడియో ద్వారా భారత ఎన్నికల సంఘం కమీషనర్ జ్ఞానేష్ కుమార్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, 1950 జనవరి 25వ తేదీన ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం స్థాపించబడిందని, ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉందని అన్నారు. మనదేశంలో వేలు మీద పడే సిరా చుక్క ద్వారా మాత్రమే ప్రభుత్వాలు మారతాయని,18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఒక్క ఓటుతో గెలుపు, ఓటములు స్థానాలు మారుతాయని తెలిపారు. యువ ఓటర్లు తమ స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో అర్హత గల వారు స్వచ్ఛందంగా, పారదర్శకంగా, నిస్పక్షపాతంగా, నిర్భయంగా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నా భారతదేశం – నా ఓటు అనే నినాదంతో అధికారులు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్, యంగ్ ఓటర్స్, దివ్యాంగ ఓటర్లు, ఓటు హక్కు నమోదు చేయడానికి కృషి చేసిన ఉత్తమ బూత్ స్థాయి అధికారులు, స్వీప్ నోడల్ ఆఫీసర్, ఓటు హక్కు వినియోగంపై ప్రచారం చేసిన కళాజాత బృందాన్ని, లక్షెట్టిపేట, హాజీపూర్ తహసిల్దార్లను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు, ధ్రువపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా తపస్ పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఎన్నిక



మంచిర్యాల, జనవరి 25 (మన వార్త ప్రతినిధి):తపస్ జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బగ్గని రవి కుమార్, భారతీ అశోక్ లు తెలిపారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ సూచన మేరకు మంచిర్యాల తపస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బగ్గని రవి కుమార్, భారతీ అశోక్ ల ఆధ్వర్యంలో 28 మందితో కూడిన పూర్తిస్థాయి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఓడ్నాల రాజశేఖర్ జిల్లా కమిటీని అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రెమ్యూనరేషన్ చెల్లించాలని, పెండింగ్ లో గల ఐదు డిఏలను వెంటనే ప్రకటించి, పిఆర్సిని అమలు చేయాలని అన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, జీవో 317 తో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర సహాధ్యక్షులు బండి రమేష్, వెబ్సైట్ వింగ్ కన్వీనర్ విద్యాసాగర్, మహిళ కో కన్వీనర్ ఎలగందుల రమాదేవి లు పాల్గొన్నారు.

# ఐక్యమత్యం ద్వారానే సంఘం అభివృద్ధి చెందుతుంది...

**–రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు: కృష్ణారెడ్డి...**

ఇల్లంతకుంట,జనవరి 25 (మన వార్త ప్రతినిధి);సభ్యుల ఐకమత్యం ద్వారానే సంఘం పురోభివృద్ధి చెందుతుందని జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వర కళ్యాణ మండపంలో మండల శాఖ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి అధ్యక్షతన ఆదివారం ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్ణయాత్మక శక్తిగా రెడ్డిలు ఎదగాలన్నారు.రెడ్డిలు అంటేనే ఇతరులకు సహాయం చేసే గుణం కలిగివున్న వారన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను నిరుపేద రెడ్డిలు ఉపయోగించుకోవాలని సూచించారు.సంఘ సభ్యులు తరచూ సమావేశం అవుతూ సమస్యలపై చర్చించాలని సూచించారు.జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వసతి గృహం,వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు.రాబోవు ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు.గతంలో ప్రజాప్రతినిధులుగా పనిచేస్తూ ఆర్థికంగా నష్టపోయిన కూడా వారి సేవలు గ్రామాలలో చిరస్థాయిగా ఉంటాయన్నారు.ప్రస్తుతం ఎన్నికైన నాయకులు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో రెడ్డి సంఘ భవనం,నిరుపేద రెడ్డిలను ఆదుకోవడానికి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని పలువురు సూచించారు.ఇటీవల ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాఘవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రమణారెడ్డి,ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,ఎంఎస్ అధ్యక్షురాలు కట్ట సౌమ్య,రెడ్డి సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డిల తో పాటు వివిధ గ్రామాల రెడ్డి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా కర్తవ్య బోధ్ దివస్ కార్యక్రమం



మంచిర్యాల, జనవరి 25 (మన వార్త ప్రతినిధి):తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బగ్గని రవి కుమార్, భారతి అశోక్ ల ఆధ్వర్యంలో ఆదివారం తపస్ కార్యాలయం స్వామి వివేకానంద జయంతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి లను పురస్కరించుకొని ఘనంగా ప్రతి సంవత్సరం నిర్వహించే కర్తవ్య బోధ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో తపస్ సభ్యులు ఉండాలని, సైనికుల్లాగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్ఫూర్తిదాయకమైన మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన తపస్ మంచిర్యాల జిల్లా శాఖను విశిష్ట అతిథులు జిల్లా విద్యాధికారి యస్ యాదయ్య అభినందించారు. ముఖ్య వక్త తెలంగాణ ప్రాంత గ్రామ వికాస సంయోజక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వహించడమే నిజమైన కర్తవ్య బోధ్ దివస్ అని, స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు బండి రమేశ్, సయింపు శ్రీనివాసరావు, విద్యాసాగర్, రమాదేవి, జిల్లా నాయకులు మోకెనపల్లి శ్రీనివాస్, అయిందాల నాగేందర్, కొట్టె నాగరాజు, మ్యాకం రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

# 30 వసంతాల అపూర్వ కలయిక..



మధిర జనవరి( మన వార్త )మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ పాఠశాలలో 1992 నుండి 97 వరకు విద్యను అభ్యసించిన విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయికతో మీ సమయాన్ని ఈరోజు సిరిపురం హైస్కూల్లో ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ప్రిన్సిపాల్ విద్యావేత్త ఇంటర్ బోర్డు మెంబర్ కర్నాటి రామ్మోహన్ రావు చీఫ్ గెస్ట్ గా హాజరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు క్రమశిక్షణతో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని మీ పిల్లల్ని మీ కుటుంబాలను చక్కబెట్టుకున్నారని సొసైటీలో ఓ మంచి స్థానాన్ని గుర్తింపును పొందారని ఇంకా మీ పిల్లల్లో మీరు ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వారి జ్ఞాపకాలను మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు లాజర్, రాష్ట్ర ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి, ఉపాధ్యాయురాలు వాణి, శ్రీనివాసరావు, సర్వేశ్వరరావు, సాంబశివరావు, నంబూరు జనార్దన్ రావు, దేవి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవీ విద్యార్థులు ఆనంద్ సతీష్ శేషు భారతి, అహ్మద్ భాషా, స్రవంతి తులసి, శ్రీనివాసరావు, చంద్రం, దర్శి ప్రభాకర్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా..

**–ఇల్లంతకుంట ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ...**

ఇల్లంతకుంట,జనవరి 25 (మన వార్త ప్రతినిధి);ప్రజలకు దగ్గరుండి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకే ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడం జరిగిందని ఇల్లంతకుంట ఉపసర్పంచ్,ప్రముఖ పురోహితుడు మూగు నాగరాజు శర్మ పేర్కొన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసులకు ప్రతి ఇంటింటికీ గంగాధర క్షేత్ర వ్యవస్థాపకుడు కీర్తిశేషులు శ్రీ మూగు దామోదర శర్మ జ్ఞాపకార్థం మంచినీటి వాటర్ బబుల్ క్యాన్లను ఉచితంగా పంపిణీ చేశారు.మొత్తం 66 బబుల్ క్యాన్ లను ఆయన గంగాధర క్షేత్రం తరపున కాలనీవాసులకు పంపిణీ చేశారు.ఇదివరకే మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే .ఇల్లంతకుంట మండల కేంద్రంలో మరో మూడు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర క్షేత్ర సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## సహాయం చేయడంలో సరిలేరునీకెవ్వరుఅనిపించుకున్న ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి జనవరి 25 మనవార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలోని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం మాజీ జడ్పీటీసీ,మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో లబ్దిదారులకు సిమెంట్ బస్తాలను ఆదివారం గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం అందజేశారు.గ్రామంలోని లక్నమోనీ యాదమ్మ భర్త అంజయ్య,లక్నమోనీ జయమ్మ భర్త శ్రీను, చిలకం శాంతమ్మ, భర్త జంగయ్య, కోడెల వెంకటమ్మ భర్త వెంకటయ్య లు ఇండ్ల నిర్మాణం చేపట్టారు.ఆర్థిక పరిస్థితుల కారణంగా నిర్మాణం పనులు సకాలంలో పూర్తి కాక ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామానికి చెందిన ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డికి తెలపడంజరిగింది.లబ్దిదారుల ఇబ్బందులను శ్రీనివాస్ రెడ్డి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన వెంకటేష్ లబ్దిదారుల ఇండ్ల నిర్మాణం పూర్తి కోసం సిమెంట్ అందించారు.తమ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన ఉప్పల వెంకటేష్ సహాయం చేయడంలోనూ సరిలేరునీకెవ్వరుఅనిపించుకుంటున్నారని తమ ఇంటి నిర్మాణం కోసం సాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్నమోనీ మల్లేష్,ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్,వార్డు సభ్యులు దుగ్గాపురం శివుడు,గుద్దేటి విష్ణు, గ్రామస్తులు గుమ్మకొండ మల్లారెడ్డి,మల్లయ్య,బాలమల్లేష్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి సీ.ఎం.ఆర్.ఎఫ్.చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి జనవరి 25 మన వార్తా ప్రతినిధి** సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు.తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన బి.మధుసూధన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.సీ.ఎం.ఆర్.ఎఫ్. ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలోబి.మధుసూధన్ రెడ్డికు 50వేల రూపాయల చెక్కును బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీ.ఎం. సహాయ నిధిని అందరు వినియోగించుకోవాలన్నారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సప్త వాహనాలపై ఊరేగిన స్వర్ణగిరిశుడు...



**–స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా దివ్య విమాన రథోత్సవం...**
**–భక్తుల గోవింద నామాలతో మారుమోగిన మానేపల్లి హిల్స్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 25** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం రోజు సప్త వాహనాలపై శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగిన శ్రీనివాసుడు. స్వర్ణగిరి దేవస్థానంలో రథ సప్తమి వేడుకలలో భాగంగా నేటి ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని సప్త వాహనాలు సూర్య ప్రభా వాహనం , చిన్న శేష వాహనం , గజవాహనం , హనుమంత వాహనం , కల్పవృక్ష వాహనం , చంద్ర ప్రభావాహనం , గరుడ వాహనాలపై శ్రీదేవి భూదేవి సమేతంగా స్వర్ణగిరి శ్రీనివాసుడు ఆలయ పురవీధులలో వందలాది మంది భక్తుల గోవిందా నామాలను పటిస్తూ స్వామివారి పల్లకి సేవను మోసేందుకు అత్యంత ఉత్సాహాన్ని కనబరిచారు. రథసప్తమి వేడుకలలో చిన్నపిల్లలు కూచిపూడి భరతనాట్యం వంటి కార్యక్రమాలరతో ఆలయానికి విచ్చేసిన భక్తులను అలరించారు. మధ్యాహ్నం స్వామివారి నిత్యాన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు స్వామివారి నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి 8 గంటలకు స్వర్ణగిరి శ్రీనివాసుని దివ్య విమాన రథోత్సవం పై అధిరోహింప జేసి ఆలయ మాడవీధులలో శోభాయమానంగా ఊరేగించారు.

## బి.టి.ఆర్ ఫౌండేషన్ సేవలకు ఇండియన్ ఐకాన్ పురస్కారం..

**–స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డుతో బెంద్రం తిరుపతి రెడ్డి సన్మానం...**

**ఇల్లంతకుంట,జనవరి 25 (మన వార్త ప్రతినిధి):**తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక ఆధ్వర్యంలో



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక,ఒడిశా,మహారాష్ట్ర,పాండిచ్చేరి రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన ఇండియన్ ఐకాన్ పురస్కారాల కార్యక్రమం ఆదివారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో,ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డికి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డును ప్రదానం చేశారు.పేద ప్రజలకు బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సహాయ సేవలను కొనియాడుతూ,తెలుగు వెలుగు జాతీయ ఐకాన్ పురస్కారాల నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు.సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బి.టి.ఆర్ ఫౌండేషన్ కార్యక్రమాలు అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బీసీల హక్కుల కోసం బీసీలంతా ఐక్యమవ్వాలి

**– బీసీ ఆజాధి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు:జక్కని సంజయ్ కుమార్...**

**శంకరపట్నం:జనవరి25(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం వంకాయగూడెం లోని మాధవసాయి గార్డెన్ లో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బీసీల విజయ గర్జన సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య



తనయుడు ఆర్.అరుణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు చట్టసభల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేయాలని సూచించారు.బీసీల హక్కుల సాధన కోసం బీసీలంతా ఐక్యం అవ్వాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలలో సర్పంచులుగా ఉప సర్పంచ్ లు గా వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొంగోని అభిలాష్ గౌడ్,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు బీసీ సంఘం నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ ఆనంద్ జన్మదినం సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి జనవరి 25 మనవార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ ఆనంద్ జన్మదినం సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. స్థానిక టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణతో కలిసి వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ ఎంపీపీ ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం క్రీడాకారుల ప్రతిభను చాటి చెప్పడానికి ఎంతగానో ఉపయోగ పడతాయని ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు ఇలాంటి పోటీలకు క్రీడాకారులు వేదికగా చేసుకొని గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మండల స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు రానిచ్చి కడ్తాల్ మండలానికి మంచి పేరు తేవాలని వారు కోరారు.ఈ క్రీడల వల్ల యువత మానసిక ఉల్లాసంతో పాటు క్రీడా స్ఫూర్తిని చాటుతాయని క్రీడల్లో యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి క్రీడల వైపు మల్లడానికి క్రీడలు ఉపయోగపడతాయని శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు నాయకత్వ లక్షణాలు టీం వర్క్ నేర్చుకుంటారని క్రీడాకారులకు సూచించారు. వాలీబాల్. కబడ్డీ. షటిల్. క్రికెట్ వంటి క్రీడలలో యువత తన ప్రతిభను చాటాలన్నారు.కుల రాజకీయ భేదాలు మరచి ఒక జట్టుగా ఆడినప్పుడు నిజమైన మండల ఐక్యత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నాయకులు మంగళపల్లి నరసింహ మహేష్ వెంకటేష్ సంతోష్ రాఘవేందర్ నరేష్ వినయ్ జగన్ శ్రీకాంత్ రాజా దేవేందర్ రాజేందర్ సోను లక్ష్మణ్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25 (మన వార్తా ప్రతినిధి )**జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో బి ఎల్ ఓ లకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే విధంగా బూత్ లెవెల్ అధికారులు రూపొందించిన అందమైన ముగ్గులు అందరి మన్ననలుపొందాయన్నారు.అదేవిధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్నిపురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. చిన్న వయసులోనే ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు)కు అవసరమైన కిట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, తాసిల్దార్లు పుల్లయ్య, ధార ప్రసాద్, ఎన్నికల జిల్లా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు విద్యార్థులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం..



**ఇల్లందకుంట,జనవరి25( మన వార్త ప్రతినిధి):**మై ఇండియా మై ఓట్ కార్యక్రమం టేకుర్తి గ్రామలోని అంగన్వాడి సెంటర్‌లో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నిర్వహించారు.ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన అంగన్వాడి సెంటర్‌లో నిర్వహించిన "మై ఇండియా మై ఓట్'' కార్యక్రమం ఎంతో గొప్పదని,ఎంతో ప్రాముఖ్యత కలిగినదని,ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు అనేది మనకు లభించిన గొప్ప హక్కు. అదే మన భవిష్యత్తును నిర్ణయించే ఆయుధమని చెప్పారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలో బాధ్యతగా ఓటు వేయాలన్నారు.ఇది కేవలం హక్కు మాత్రమే కాదు మన ధర్మం, మన బాధ్యత అని తెలిపారు.ముఖ్యంగా యువత ఈ విషయంలో ముందుండాలి."మై ఓట్ □ మై ఇండియా" అంటే నా ఓటు నా దేశ భవిష్యత్తు, నా ఓటు నా గ్రామ అభివృద్ధి,నా ఓటు నా కుటుంబ భవిష్యత్తు అని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా ఈ అవగాహన గ్రామస్థాయికి చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రతి తల్లి, ప్రతి కుటుంబం ఈ విషయాన్ని పిల్లలకు చెప్పాలన్నారు.ఓటు విలువ తెలుసుకున్న తరమే బలమైన భారతదేశాన్ని నిర్మిస్తుందన్నారు.మన గ్రామం టేకుర్తి నుంచి ఓటు అవగాహనలో ఆదర్శ గ్రామంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బందికి, అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ....



**చేగుంట జనవరి 25 ( మన వార్త ప్రతినిధి )** 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంట మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు నాయకులతో కలిసి స్థానిక ప్రభుత్వ పాఠశాల నుండి గాంధీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఓటు మన హక్కు అని ఓటు వేయడం మన బాధ్యత అని నినాదాలతో ర్యాలీ కొనసాగింది జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నోట్లకు ఓట్లను అమ్ముకోకూడదని ఆయన తెలిపారు ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదని అది దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అని తాసిల్దార్ శివ ప్రసాద్ తెలిపారు, ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయభారత్ రెడ్డి, రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, దివాకర్, నగేష్, వెంకట్, గౌడ్, మల్లేశం, బిక్షపతి, రామచంద్రం, రాము, తోపాటు జీపీఓలు విద్యార్థులు పాల్గొన్నారు

## రాఘవులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పైడాకుల అశోక్..



**ములుగు జిల్లా జనవరి25 మన వార్త ప్రతినిధి** ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆకస్మాత్తుగా మృతి చెందిన దొనికెల రాఘవులు దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్. గోవిందరావుపేట మండల దుంపెల్లిగూడెం గ్రామానికి చెందిన దొనికెల రాఘవులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆకస్మాత్తుగా మృతి చెందగా వారి దశదిన ఖర్మ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొని మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, సుడి సత్తిరెడ్డి, కట్ల జనార్ధన్ రెడ్డి, బొల్లు కుమార్, జక్కు రణదీప్, కిషన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాలువలో యువకుడు గల్లంతు



**– కరీంపేట గ్రామంలో విషాదం...**

**శంకరపట్నం:జనవరి25(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన సాధుల అనిల్(21) అనే యువకుడు ఎస్సారెస్పీ కాలువలో గల్లంతయ్యాడు.ఆదివారం సాయంత్రం పొలం పనులు ముగించుకొని బురద బట్టలు పిండుతుండగా ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు.అది గమనించిన స్థానిక రైతులు పోలీసులకు సమాచారమివ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి దిగువమానేరు జలాశయం నుండి నీటి విడుదల నిలిపివేశారు.ఆదివారం అర్ధరాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది.కాగా కరీంపేట గ్రామంలో విషాదం నెలకొంది.

# 12వ వార్డులో బిజెపి అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించిన నాయకులు...



**రామయంపేట జనవరి 25 ( మన వార్త (ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా 12 వ వార్డులో బీజేపీ ని గెలిపించడమే లక్ష్యంగా శీలం అవినాష్ రెడ్డి అధ్యక్షతన ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది, బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే 12 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాగి రాములు రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ రామంపేట మున్సిపల్ కో కన్వీనర్ సిద్దారములు గారు మాజీ మండల అధ్యక్షుడు దయానంద్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి అక్కలా అనిల్ బూత్ అధ్యక్షులు భరత్ బాసం అనిల్ నితిన్ కార్తీక్ పాల్గొన్నారు

# సూర్య వాహనంపై రంగనాథ స్వామి



**శ్రీరంగాపురం జనవరి 25 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన పూజారి విష్ణు నారాయణాచార్యులు తెలిపారు.ముందుగా ఉదయాన్నే ప్రభాత సేవ అనంతరం సూర్య వాహనంపై రంగనాథ స్వామి ఊరేగింపు నిర్వహించామని,రథసప్తమి సందర్భంగా దేవాలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయని.సాయంత్రం చంద్రప్రభ వాహనంపై రంగనాథ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోవిందాచార్యులు,కన్నయ్య చార్యులు ఆలయ సిబ్బంది మహేష్,రంగస్వామి,కృష్ణయ్య,గోపాల్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం..




**ఇల్లందకుంట,జనవరి25( మన వార్త ప్రతినిధి):**మై ఇండియా మై ఓట్ కార్యక్రమం టేకుర్తి గ్రామలోని అంగన్వాడి సెంటర్లో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నిర్వహించారు.ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన "మై ఇండియా మై ఓట్" కార్యక్రమం ఎంతో గొప్పదని,ఎంతో ప్రాముఖ్యత కలిగినదని,ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు అనేది మనకు లభించిన గొప్ప హక్కు. అదే మన భవిష్యత్తును నిర్ణయించే ఆయుధమని చెప్పారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలో బాధ్యతగా ఓటు వేయాలన్నారు.ఇది కేవలం హక్కు మాత్రమే కాదు మన ధర్మం, మన బాధ్యత అని తెలిపారు.ముఖ్యంగా యువత ఈ విషయంలో ముందుండాలి."మై ఓట్ ▯ మై ఇండియా" అంటే నా ఓటు నా దేశ భవిష్యత్తు, నా ఓటు నా గ్రామ అభివృద్ధి,నా ఓటు నా కుటుంబ భవిష్యత్తు అని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా ఈ అవగాహన గ్రామస్థాయికి చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రతి తల్లి, ప్రతి కుటుంబం ఈ విషయాన్ని పిల్లలకు చెప్పాలన్నారు.ఓటు విలువ తెలుసుకున్న తరమే బలమైన భారతదేశాన్ని నిర్మిస్తుందన్నారు.మన గ్రామం టేకుర్తి నుంచి ఓటు అవగాహనలో ఆదర్శ గ్రామంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బందికి, అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు




**రాజన్న సిరిసిల్ల, జనవరి – 25 (మన వార్త)** ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జు=ూ) గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తాం



**వేములవాడ జనవరి 25 (మన వార్త)**అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి అందజేశారు..అనంతరం 10 లక్షలతో భగవంతరావు నగర్ రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు..వారు మాట్లాడుతూ ములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు.మురుగు నీరు గుడి చెరువులో,మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయన్నారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు..

# మన్ కీ బాత్ వీక్షణ..



**జమ్మికుంట, జనవరి 25( మన వార్త (ప్రతినిధి):**పట్టణంలోని 24వ వార్డులో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాగూర్ నివాసంలో ప్రధాని నరేంద్ర మోడీ 130 మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వార్డు ప్రజలు మరియు యువత కలిసి మోడీ దేశ అభివృద్ధి మరియు యువతకు పెద్దపీట వేయడం లాంటి పలు విషయాల పైన నిర్దేశించిన సూచనలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, సుధా వేణుమాధవ్, చంద్రగిరి శ్రీనివాస్, రాకేష్ ఠాగూర్, తాళ్లపల్లి ప్రభాకర్, కైలాష్ కోటి రాహుల్, టి సంపత్, ఎండి షబ్బీర్, కార్తికేయ సామ్రాట్, యశ్వంత్, తాళ్లపల్లి హరీష్, పలువురు పాల్గొనడం జరిగింది.

# ఇల్లందకుంట డిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక..




**ఇల్లందకుంట,జనవరి25( మన వార్త (ప్రతినిధి):**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఇల్లందకుంట మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా ఏబూసి శ్రీనివాస్,ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. సదానందం, జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి సమక్షంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా ఎస్. సంపత్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. వేణు, ఉపాధ్యక్షులుగా జి. ప్రకాష్, టి. సంతోష్, డి. ఉమాదేవి, ఆర్. రాజిరెడ్డి,కార్యదర్శులుగా కె. అనిల్, సిహెచ్. రామకృష్ణ, టి. రమాదేవి, వి. శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్లుగా ఏ. శ్రీనివాస్, ఎం సమ్మిరెడ్డి, టి. శ్రీధర్, వి.శాంతమ్మ, బి. రమాదేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా డి. ఆనందం,ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎస్. నికిత, ఏ. అపర్ణ లు ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్. విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఇల్లందకుంట డి టి ఎఫ్. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. సంపత్, సిహెచ్. వేణు మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు మరియు పిఆర్సి, జిపిఎఫ్ బకాయిలు, పెన్షనర్స్ కి రావలసిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మందారపు సదానందం, డిటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టాప్ కంపెనీల సంపద ఆవిరి మార్కెట్లో 2.51 లక్షల కోట్ల నష్టం!



**ముంబై** గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో పెట్టుబడిదారులకు భారీ నష్టం వాటిల్లింది. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో దేశంలోని టాప్ 10 విలువైన కంపెనీల్లో 9 సంస్థల మార్కెట్ విలువ మొత్తం 2.51 లక్షల కోట్ల మేర తగ్గిపోయింది. సూచీలు భారీగా పతనం కావడంతో మార్కెట్లో భయం నెలకొంది.ఈ నష్టాల్లో అత్యధికంగా దెబ్బతిన్న సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. ఆ కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా 96,960 కోట్ల మేర తగ్గి 18,75,533 కోట్లకు పరిమితమైంది. అలాగే బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ విలువ 14,093 కోట్లకు పైగా పడిపోయి 5,77,353 కోట్లకు చేరింది. ఐసీఐసీఐ బ్యాంక్ 48,644 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 22,923 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ 17,533 కోట్ల మేర తమ సంపదను కోల్పోయాయి. టీసీఎస్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్ సంస్థల మార్కెట్ విలువలు కూడా గణనీయంగా తగ్గాయి.ప్రపంచ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు, విదేశీ పెట్టుబడిదారుల వరుస అమ్మకాలు, రూపాయి బలహీనత వంటి అంశాలు ఈ పతనానికి ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. దేశీయంగా ఆర్థిక ఆందోళనలు పెరగడంతో అమ్మకందారుల ఆధిపత్యం కొనసాగిందని విశ్లేషిస్తున్నారు. గత వారం సెన్సెక్స్ 2032 పాయింట్లకు పైగా నష్టపోయింది.అయితే ఈ భారీ పతనంలోనూ హిందుస్థాన్ యూనిలీవర్ మాత్రమే లాభాల్లో నిలిచింది. ఆ సంస్థ మార్కెట్ విలువ 12,311 కోట్ల మేర పెరిగి 5,66,733 కోట్లకు చేరడం విశేషం. అన్ని నష్టాల మధ్య కూడా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యంత విలువైన కంపెనీగా తన స్థానాన్ని కొనసాగిస్తోంది.

# మెగా విక్టరీ మాస్ ధమాకా..
# చిరు-వెంకీ స్టెప్పులతో పూనకాలు..



– అదిరిపోద్ది సంక్రాంతి ఫుల్ వీడియో రిలీజ్!!

**హైదరాబాద్ ,25 జనవరి :** మెగాస్టార్ చిరంజీవి మరియు విక్టరీ వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తేనే అభిమానుల్లో ఉత్సాహం ఉప్పొంగిపోతుంది. అలాంటిది ఇద్దరూ కలిసి స్టెప్పులు వేస్తే థియేటర్లు జాతరలా మారడం ఖాయం. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన మన శంకరవరప్రసాద్ గారు చిత్రంలో ఇదే మ్యాజిక్ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో మెరవడమే కాకుండా చిరుతో కలిసి అదిరిపోద్ది సంక్రాంతి పాటలో చిందులేసి అభిమానులకు పూనకాలు తెప్పించారు. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించగా ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మెగా విక్టరీ మాస్ సాంగ్ ఫుల్ వీడియోను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. పాట విడుదలైన క్షణాల నుంచే సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన స్పందన వస్తోంది. మాస్ పల్ తెలిసిన పదాలతో కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం పాటకు మరింత ఊపునిచ్చింది. నకాశ్ అజీజ్ మరియు విశాల్ దద్లానీ తమ శక్తివంతమైన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం ప్రేక్షకులను మొదటి నుంచి చివరి వరకు ఉత్సాహంగా ఉంచుతోంది. చిరంజీవి మార్క్ కామెడీ, యాక్షన్‌కు వెంకటేశ్ స్టైల్ కలవడంతో తెరపై అదిరిపోయే ఎనర్జీ కనిపిస్తోంది. చిరు□వెంకీ మధ్య కెమిస్ట్రీ, గ్రేస్ ఫుల్ డాన్స్ మూమెంట్స్ చూసి అభిమానులు అదిరిపోద్ది అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో పాట ట్రెండ్ అవుతూ అభిమానుల్లో మాస్ సంబరాలను రెట్టింపు చేస్తోంది.

# ఓటీటీలోకి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ పతంగ్..

– జనవరి 30 నుంచి డిజిటల్ ప్రసారం!!

**హైదరాబాద్ ,25 జనవరి 2026 :** సికింద్రాబాద్ బస్తీ నేపథ్యం మరియు గాలిపటాల పోటీల ఇతివృత్తంతో తెరకెక్కిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ పతంగ్ ఇప్పుడు డిజిటల్ విడుదలకు సిద్ధమవుతోంది. గత ఏడాది డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం తనదైన శైలిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ప్రముఖ డిజిటల్ వేదిక సన్‌నెక్స్ట్‌లో జనవరి 30 నుంచి ప్రసారం కానుంది. ప్రముఖ నిర్మాత డి సురేష్ బాబు సమర్పణలో ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకత్వం వహించిన ఈ సినిమా ముక్కోణపు ప్రేమకథను వినోదాత్మకంగా ఆవిష్కరించింది. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, వంశీ పూజిత్, ప్రణవ్ కౌశిక్ ప్రధాన పాత్రల్లో నటించగా, గౌతమ్ వాసుదేవ్ మీనన్ మరియు ఎస్ పి చరణ్ కీలక పాత్రల్లో మెరిశారు. యువతను ఆకట్టుకునే కథనం, స్నేహం, ప్రేమ, పోటీ భావోద్వేగాల సమ్మేళనంగా ఈ సినిమా రూపొందింది. కథ విషయానికి వస్తే విస్కీ మరియు అరుణ్ చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. వారి జీవితంలో ఐశ్వర్య ప్రవేశించడంతో ఇద్దరికీ ఆమెపై ప్రేమ కలుగుతుంది. దీంతో స్నేహంలో స్వల్ప దూరం ఏర్పడుతుంది. ఈ ముక్కోణపు ప్రేమకు ఓ స్పష్టమైన ముగింపు కోసం ఇద్దరూ గాలిపటాల పోటీని ఎంచుకుంటారు. చివరకు ఎవరు గెలిచారు, ఐశ్వర్య ఎవరిని వరించింది అనేదే ఈ సినిమా ప్రధాన కథాంశం. థియేటర్లలో మంచి స్పందన పొందిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ వేదికపై మరింత మంది ప్రేక్షకులను అలరించనుంది.




# విజయ్ మూవీకి పవర్ ఫుల్ టైటిల్...

– హ్యాట్రిక్ ఖాయమేనా..! అభిమానుల్లో హై వోల్టేజ్ క్రేజ్..!!

**హైదరాబాద్ 25 జనవరి:** టాలీవుడ్ యూత్ స్టార్ విజయ్ దేవరకొండ మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యపరచేందుకు సిద్ధమయ్యాడు. ఈసారి నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో కలిసి భారీ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నాడు. టాక్సీవాలాతో తనదైన శైలిని నిరూపించిన దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండటంతో మొదటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుండగా, త్వరలోనే అధికారిక టైటిల్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన విజయ్ ఫస్ట్ లుక్ అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రానికి రణబలి అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సినీ వర్గాల్లో బలమైన టాక్ వినిపిస్తోంది. కథా నేపథ్యానికి ఈ పేరు అచ్చుగా సరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. బ్రిటిష్ పాలన కాలాన్ని నేపథ్యంగా తీసుకుని, 1854 నుంచి 1878 మధ్య జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా కథను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. విజయ్‌ను ఇప్పటివరకు చూడని విధంగా ఇంటెన్స్ పీరియాడికల్ పాత్రలో చూపించనున్నారని సమాచారం. ఈ సినిమా అభిమానుల ఆకలి తీరేలా ఉంటుందని దర్శకుడు ఇటీవల చేసిన వ్యాఖ్యలు మరింత ఉత్కంఠను పెంచాయి. గీత గోవిందం, డియర్ కామ్రేడ్ తర్వాత విజయ్ -రష్మిక జంట మూడోసారి తెరపై కనిపించనుండటంతో అభిమానుల్లో హ్యాట్రిక్ హిట్ ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాతలు సినిమాను ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. కొంతకాలంగా సరైన విజయాన్ని అందుకోలేకపోయిన విజయ్‌కు ఈ చిత్రం లక్కీ టర్నింగ్ పాయింట్ అవుతుందా అనే చర్చ సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. టైటిల్ అధికారికంగా ప్రకటించిన తర్వాత ఈ సినిమా క్రేజ్ మరింత పీక్స్‌కు వెళ్లడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# సునామీలా విరుచుకుపడిన భారత బ్యాటర్లు
# సిరీస్ గెలుపు



టీ 20క్రికెట్‌లో భారత జట్టు తమకు తిరుగులేదని చాటుతూ వరల్డ్‌కప్ సన్నాహక సిరీస్‌లో పంజా విసిరింది. గువాహటిలో ఓపెనర్ అభిషేక్ శర్మ(68 నాటౌట్) శివాలెత్తిపోగా..కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(57 నాటౌట్) బౌండరీలతో చెలరేగాడు. వీరిద్దరి విధ్వంసంతో కివీస్ బౌలర్లు కుదేలవ్వగా.. పది ఓవర్లలోనే 154 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఉఫ్‌మనిపించింది. నిర్ణయాత్మక మ్యాచ్‌లో బ్యాటుతో, బంతితో తేలిపోయిన కివీస్ మూడో ఓటమితో సిరీస్ సమర్పించుకుంది. స్వదేశంలో పొట్టి ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ భారత జట్టు సిరీస్ విజయంతో రెచ్చిపోయింది. వేదిక మారినా విజయం మాదే అన్నట్టుగా చెలరేగిన టీమిండియా వరుసగా మూడో మ్యాచ్‌లోనూ గెలుపు గర్జన చేసింది. స్వల్ప ఛేదనలో న్యూజిలాండ్ బౌలర్లను బెంబేలెత్తిస్తూ ఓపెనర్ అభిషేక్ శర్మ(68 నాటౌట్) సిక్సర్ల మోత మోగించాడు. పవర్ ప్లేలోనే సంజూ శాంసన్(0), ఇషాన్ కిషన్(28) ఔటైనా.. తన జోరుకు బ్రేకుల్లేవంటూ.. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి లేదంటే స్టాండ్స్‌లోకి పంపాడీ చిచ్చరపిడుగు. డఫ్ఫీ వేసిన ఆరో ఓవర్లో 4, 4, 6 తో 14 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. రాయ్‌పూర్‌లో హాఫ్ సెంచరీతో ఫామ్ అందుకున్న సూర్యకుమార్ యాదవ్(57 నాటౌట్) తన మార్క్ షాట్లతో విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ పోటాపోటీగా బంతిని బౌండరీకి తరలించగా కివీస్ బౌలర్లు తెల్లమొఖం వేశారు. అగ్నికి వాయువు తోడైనట్టు అభిషేక్ జతగా సూర్య చెలరేగడంతో.. పది ఓవర్లలోనే 154 పరుగుల లక్ష్యాన్ని అందుకుంది భారత్. తద్వారా వరుసగా తొమ్మిదో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఫిలిప్స్ ఒక్కడే..గువాహటిలో భారత బౌలర్లు న్యూజిలాండ్ బ్యాటర్లకు బ్రేకులు వేశారు. భారీ స్కోర్‌తో సిరీస్ కాపాడుకోవాలనుకున్న వారి ప్రయత్నాలకు గండికొడుతూ.. వికెట్ల వేటతో ఒత్తిడి పెంచారు. జస్ప్రీత్ బుమ్రా(3-17) విజృంభణకు రవి బిష్ణోయ్(2-18)స్పిన్ మ్యాజిక్ తోడవ్వగా.. కివీస్ హిట్టర్లు తడబడ్డారు. పవర్ ప్లేలోనే 3 వికెట్లు కోల్పోయిన జట్టును గ్లెన్ ఫిలిప్స్(48), మార్క్ చాప్‌మన్(32), కెప్టెన్ మిచెల్ శాంట్నర్(27) ఆదుకున్నారు. వీరి మెరుపులతో కోలుకున్న బ్లాక్‌క్యాప్స్ పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. మొత్తానికి భారత్ బ్యాటింగ్ తో చెలరేగడంతో సిరీస్ సొంతం చేసుకుంది.

# రంజీ ట్రోఫీలో సంచలనం.. డిఫెండింగ్ చాంపియన్ విదర్భను మట్టికరిపించిన ఆంధ్రా



**అనంతపురం 25 జనవరి:** రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో ఆంధ్రా జట్టు అద్భుత విజయంతో సంచలనం సృష్టించింది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన బలమైన విదర్భ జట్టును 8 వికెట్ల తేడాతో ఓడించి గ్రూప్-ఏలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. గత సీజన్ ఫైనల్ ఓటమి తర్వాత వరుసగా 16 మ్యాచ్‌లుగా అజేయంగా కొనసాగిన విదర్భ జైత్రయాత్రకు ఆంధ్రా బ్రేక్ వేసింది. అనంతపురం మైదానంలో జరిగిన ఈ మ్యాచ్ నాలుగో రోజు యువ బ్యాటర్ షేక్ రషీద్ అజేయంగా 132 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కెప్టెన్ రికీ భుయ్ 64 పరుగులతో కీలక సహకారం అందించాడు. 259 పరుగుల లక్ష్య ఛేదనలో ఆంధ్రా ఆరంభంలో ఒక వికెట్ కోల్పోయినా, తర్వాత రషీద్ భుయ్ జోడీ చక్కటి భాగస్వామ్యంతో విదర్భ బౌలర్లను పూర్తిగా నియంత్రించింది. ఇద్దరూ కలిసి వేగంగా పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగింపుకు తీసుకెళ్లారు. ఈ సీజన్‌లో రషీద్‌కు ఇది మూడో శతకం కావడం విశేషం. అతడి బ్యాటింగ్‌లో నిలకడ, దూకుడు స్పష్టంగా కనిపించింది. కొంతకాలంగా ఫామ్‌లో లేని కెప్టెన్ భుయ్ కూడా ఈ మ్యాచ్‌లో రాణించి జట్టుకు ఆత్మవిశ్వాసం నింపాడు. చివరి ఘట్టంలో రషీద్ బౌండరీతో మ్యాచ్‌ను ముగించడంతో మైదానం అంతా సంబరాలతో మార్మోగింది. ఈ విజయంతో ఆంధ్రా జట్టు 29 పాయింట్లతో పట్టికలో తొలి స్థానానికి చేరింది. విదర్భ, ఝార్ఖండ్ జట్లు 25 పాయింట్లతో తరువాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఈ ఫలితంతో ఆంధ్రా నాకౌట్ అవకాశాలు మరింత బలపడ్డాయి. మరో మ్యాచ్‌లో ముంబై జట్టు హైదరాబాద్‌ను 9 వికెట్ల తేడాతో ఓడించి నాకౌట్ బెర్తును ఖాయం చేసుకుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com